ఆంధ్రవాహిని (ఒట్టావా) నిర్వహించిన 1988 శ్రీరామనవమి కథల పోటీలో సాధారణ ప్రచురణకి ఎన్నికైన కథ

# జవాబు

విశ్వనాథ గణపతి రావు




"కమల పండక్కి రాలేదేమండి?"

అడిగాను ప్రక్కింటావిడ్ని, ఏదో పని మీద మా ఇంట్లో కొస్తే! కమల ఆమెకు పెద్ద కూతురు. పెళ్ళయి ఆరేళ్ళయినా ప్రతి పండక్కి అమ్మ గారింటికి వస్తూనే వుంటుంది. తనదీ, నాదీ ఒకే ఈడు కావడం... ప్రక్క ప్రక్క ఇళ్ళలోనే మేము వుండడం, టెంత్ వరకూ కలిసే చదువుకోవడం వలన మా మధ్య 'నువ్వు' అనుకునేటంత చనువు వుంది.

ఆ చనువుతోనే తన గురించి ఏమడిగినా దాచకుండా చెపుతుంది, ఆమెతో పాటూ ఆమె కూతురు కమల కూడా!

"ఈ పండక్కి పిలవలేదు బాబూ!" ఆమె అంది, నా ప్రశ్నకు జవాబుగా!

నాకు ఆశ్చర్యమనిపించింది. ఆ ఆశ్చర్యంతోనే, "ఎందుకూ?" అని అడిగేశాను, మనసులో అడక్కూడదనుకుంటూనే!

"ఏం చెప్పను బాబూ! మా ఇంటి పరిస్థితి నీకు తెలియనిది కాదు. ఆయన రిటైరై ఇంట్లో కూర్చున్నారు. వచ్చే పింఛన్ డబ్బులు ఏ మాత్రమని? కొడుక్కి ఉద్యోగం లేక పోయినా వయసు మీరిపోతుందని పెళ్ళి చేస్తే పిల్లలు పుట్టుకొచ్చారు. ఆ పిల్లలతో వాళ్ళు నలుగురూ కలిసి ఈ పింఛన్ డబ్బుల మీదే ఆధారపడి వున్నారు. ఇంకా పెళ్ళి కావడానికి ఎదిగొచ్చిన ఆడపిల్లలు ఇద్దరు వుండనే వున్నారు"

ఆమె చెప్పడం ఆపి పైట కొంగుతో నుదుట పట్టిన చిరు చెమటను తుడుచుకుంది. నాకు తెలిసిన విషయాలే ఆమె చెపుతున్నా ఎందుకో వినాలనిపించేవిగానే వున్నాయి. అందుకే అలా వింటూ వుండి పోయాను, నా ప్రశ్నకు జవాబు ఆమె చెప్పే దానిలో ఎక్కడ దొరుకు తుందా! అని...

ఆమె మరలా చెప్పడం మొదలు పెట్టింది.

"కమలను పండక్కి పిలిస్తే ఒకంతట మరలా వెళ్ళదు బాబూ! మా అల్లుడు మంచివాడు గనుక మా పరిస్థితి గ్రహించి, తొందరగా భార్యను తీసుకెళ్ళిపోవాలని, ఎంత రమ్మన్నా... ఒక పట్టాన కదలదు. అందుకే ఆయన చిరాకుపడి వెళ్ళిపోతే, ఇది ఆ తరువాత ఎప్పుడో వారం పది రోజుల తరువాత ధీమాగా వెళుతుంది. అది మా పరిస్థితి గ్రహించాలి గాని మేము మాత్రం ఇంటి కొచ్చిన కూతుర్ని వెళ్ళిపొమ్మనగలమా బాబూ!" అంది.

అప్పటికి నాకర్థమైంది, కమలను పండక్కెందుకు పిలవలేదో!

* * * * * *

పాడి పంటల మాట ఎలా వున్నా, పండగలకి కరవు లేని మన దేశంలో మరో పండగొచ్చి పడింది.

ఈ పండక్కి కమల వచ్చింది.

పెరట్లో నూతి దగ్గర స్నానం చేస్తున్న నాకు, వాళ్ళ పెరట్లో తాడు మీద బట్టలారబెడుతూ కనిపించింది కమల. కమల చాలా అందంగా, ముద్ద మందారంలా వుండేది. ఇప్పుడు కాస్త వడిలింది. మునుపటి కోమల రూపం లేదు. ఎలా వుంటుంది? పెళ్ళయి ముగ్గురు పిల్లలకు తల్లయింది కదా? పిల్లలు పుడితే అందం తగ్గిపోతుందా? ఏమో!

"ఏయ్ రఘూ బాగున్నావా? ఏమిటి ఇంత పొద్దు పోయాక స్నానం చేస్తున్నావ్!"

కమల పలకరింపుతో ఉలిక్కిపడి అటు చూశాను.

"ఏమీ లేదు నువ్వు బాగున్నావా?"

ఆమె తల ఊపింది.

నేను టవల్ కట్టుకుని, లుంగీ విడిచి ఇంట్లోకి వెళుతుంటే వీధి లోంచి కమల అమ్మగారు వస్తూ కనిపించారు. ఆమె పలకరింపుగా నవ్వి "కమల వచ్చింది బాబూ!" అన్నారు.

"చూశానండి!" అన్నాను.

"పోయినసారి పండక్కి పిలవలేదని నిష్ఠూరంగా ఉత్తరం వ్రాసింది. అందుకే వాళ్ళ నాన్నగారు ఈసారి స్వయంగా వెళ్ళి తీసుకొచ్చారు" అంటూ ఆమె మా అమ్మ గారి దగ్గరికి ఏవో మాట్లాడాలన్నట్టు వెళ్ళి

## అడవికై అన్వేషణ

కరిగి ప్రవహించే కోరికలకి
కొంబర్దలసలే వుండవు
నగరానికి మనోవైకల్యం
నగరానికి 'రెడ్‌లైట్' పటాటోపం
నగరపు విషాక్త దేహంమీద
నిత్య దీపావళులు జరిగినా,
నియాన్ తోరణాలు వెలిగినా
సెలులార్ అద్దె గదుల అండమాన్‌లలో
ఆత్మలు మూగగా మూలిగినా
అంతా ప్రశాంతంగానే వుంటుంది
ప్రతివాడిలో నిదురించే అడవి మేల్కోదు—
గ్రహించడు
దిగంతాల వేపు
ఆకుపచ్చని అసంఖ్యాక హస్తాలెత్తి
జ్వాలా సూర్య బింబాల్ని ఆలింగనం చేసుకోదు
ఊహ తెలిసిన నాటినుంచీ
నేను అడవికై వెదుకుతూనే వున్నాను
సాయుధం కమ్మని ఆహ్వానాలందిస్తూనే వున్నాను
అడవినీ, ఆదిమత్వాన్నీ
ఏ నాగరికతా కప్పివుంచలేదు
అవి సిద్ధాంతాలకి కాదు
కాలానికి సంబంధించినవి

— రామతీర్థ

పోయింది.

నేనప్పుడు గట్టిగా ఓ నిర్ణయం తీసుకున్నాను. కమలను కలిసి 'నీవు మీ ఇంటి పరిస్థితి గ్రహించి మెలగాలి!' అని చెప్పాలనుకున్నాను.

* * * * * *

కమలను కలిసి మాట్లాడాలని రెండు మూడు సార్లు ప్రయత్నించాను. కాని వీలు పడలేదు. తరువాత ఓ రెండు రోజులు ఆఫీసులో మాకు ఇన్‌స్పెక్షన్ వుండడం వలన... తరువాత ఆఫీసు పని మీదే రెండు వారాలు హైదరాబాద్ క్యాంప్ వెళ్ళి పోవడం వలన అసలు ఆమెతో మాట్లాడడం పడలేదు.

క్యాంప్ నుండి రెండు గంటలకు కోణార్క్‌లో దిగి ఇంటికి రావడం...అప్పుడు గుర్తొచ్చి మా అమ్మగారిని అడగడం జరిగింది.

"కమల వెళ్ళిపోలేదు, వుంది! ఏం అలా అడుగుతున్నావు?"

"అబ్బే! ఏమీ లేదమ్మా! తను పండక్కొచ్చినా కనీసం ఓ ఐదు నిమిషాలైనా మాట్లాడలేదు నేను, అందుకే అడిగాను!"

"అది వచ్చిందంటే ఒకంతట కదలదు లేరా! వచ్చి ఇరవై రోజులైనా దానికి అమ్మగారి ఇల్లు వదలి వెళ్ళ బుద్ధి కావడంలేదనుకుంటాను... వాళ్ల ఇంటి ఆర్థిక పరిస్థితి తెలిసి కూడా ముగ్గురు పిల్లలతో ఇలా నెలలు తరబడి అమ్మగారింట్లో తిష్ట వేసి కూర్చుంటే ఎలారా? ఆ పిల్ల! పాపం వాళ్ళమ్మ వచ్చి నన్ను చెప్పమంటుంది. మనం చెపితే ఆ పిల్ల ఏమనుకుంటుందో! 'సొంత వాళ్ళకు లేని బాధ పొరుగమ్మకు ఎందుకో!' అనుకుంటుందేమోనని నా భయం. అందుకే అలాగేనని తప్పుకు తిరుగుతున్నాను!"

ఆ మాటలు వినగానే నాకు నిజమేననిపించింది. కమలను పిలిచి నేను చెప్పినా, మా అమ్మగారు ఊహించినట్టు అనుకుంటే నా పట్ల ఆమె మనసులో చెడు భావపు ముద్ర పడినా పడుతుంది. అందుకే అమ్మలాగే తనూ మౌనం వహిస్తే మంచిదేమో!

* * * * * *

ఆ రోజు ఇంట్లో కూర్చుని ఆఫీసు ఫైళ్ళు చూస్తున్నాను.

కమల తన మూడేళ్ళ మూడో కొడుకును ఎత్తుకుని వచ్చింది. ఆమెను చూడగానే "రా కమలా! పండక్కి వచ్చినా నీతో ఓ పావు గంట మాట్లాడడం పడలేదు" అంటూ సంజాయిషీ చెప్పుకున్నాను.


కమల వచ్చి నా ఎదురుగా కుర్చీలో కూర్చుంది.

"ఎప్పుడు వెళ్ళి పోతున్నావ్, అత్తవారింటికి?" ఎంత అడక్కూడదనుకున్నా ఎందుకో ఆ ప్రశ్న వచ్చేసింది నా నోటి వెంట!

నా ప్రశ్నతో ఆమె ముఖంలో రంగులు మారటం స్పష్టంగా నాకు కనిపించడం... ఆ వెంటనే మా అమ్మగారన్నమాట గుర్తొచ్చి నేను కాస్త కలవరపడటం జరిగిపోయాయి.

"నాకు తెలుసు రఘూ నువ్వీ ప్రశ్న వేస్తావని" అంది ఆమె తలదించుకుని

"ఎలా?" నా ఆశ్చర్యానికి అంతు లేదు.




క్యాలెండర్ తప్ప మరోటి కదలని ఆ ఆఫీసులో పది రోజులుగా ఫైళ్లు కూడా చకచకా కదిలిపోతున్నాయి.

ఆఫీసర్ అనంతశయనంగారి నుంచి మెసెంజర్ మొలాంఖలీ దాకా— ప్రతి ఒక్కరూ "టిప్" నుంచి "టో" వరకు "టిప్‌టాప్"గా తయారై, ఠంచన్‌గా పది గంటలకల్లా ఆఫీసుకి చేరిపోతున్నారు.

సాయంత్రం ఐదు గంటలయినా— టీకి, టిఫిన్‌కి, టాయ్‌లెట్‌కి కూడా సీట్లోంచి లేవడం లేదు స్టాఫ్ ఎవరూ. అంతా చమత్కారంగా జరిగిపోతోంది.

ఆ చమత్కారణం లేడీ స్టెనోగ్రాఫర్ డైరా!

డైరా అంటే డైరాయే!!

మిస్సిండియా పోటీల్లో మిస్ కాకూడని మినీ మిసైల్!!

దేవిక ముక్కు, సావిత్రి పెదవులు, విజయలలిత కళ్ళు, కె.ఆర్.విజయ పళ్ళు, జయమాలిని... అబ్బో, ఎందుకులెండి? కళ్లంటే చాలు, కాళ్ల లేనివాడు కూడా కాళ్లారడమే!!

నిజానికి డైరా అసలు పేరు సైరా! కాని ఆమె నుంచి "నే సైరా" అనే డైలాగ్ ఆశించిన ప్రతివాడికీ "యూ డైరా!" అనే సమాధానం రావడంతో అదే ఆమె ముద్దు పేరై కూర్చుంది. అదీకాక ప్రేమ్‌కుమార్ తాలూకు డైమన్ రాణి కూడా ఆమె.

జాయినయినప్పటి నుంచీ, జాయినయిన చోటు నుంచి కదలని డైరా తప్పనిసరై, కొంతకాలంగా అనంతశయనంగారి ఆఫీసుకి ట్రాన్స్‌ఫర్ మీద వచ్చింది.

అనంతశయనంగారు అనుభవజ్ఞుడైన ఆఫీసరు. పెద్ద "లైన్ మన్". ప్రేమకుమార్‌కి అన్ని రంగాలలోనూ గురువు.

అసలు ఆయనగారి జాతక రీత్యా రవి రాహువులు పరివర్తనలో వుండి, రాహువులో రవి వచ్చి, చంద్ర విదశలో అదృష్టం కలిసొచ్చి, ఆ ఇరవై ఏడు రోజుల్లోనే మంత్రిమండలి తారుమారయి ఇంకా కుర్చీలో వున్నాడు

## హిప్ నాటిజం

గాని, లేకపోతే రెండేళ్ల క్రిందే రిటైరయ్యేవాడు గురువుగారు...

మొదటిరోజునే డైరాతో "ఏష్టరాల్! ప్రేమ్‌కుమార్ ఈజ్ కిడ్! వాడికి ప్రేమలో ఏబీసీడీలు నేర్పింది నేను" అన్నాడు.

"ఔను సర్! ఆయనా ఈ మాటే అంటుంటారెప్పుడూ" అంది డైరా!

"ఏముంది ఆశ్చర్యపోవడానికి? ప్రతి పండక్కీ వచ్చి ఇన్నేసి రోజులు వుండిపోతుంటే ఎవరైనా వేస్తారీ ప్రశ్న! ఈ ప్రశ్నకు జవాబు నిజం చెప్పాలంటే, నీ దగ్గరున్న సమయం కొద్దీ చెప్పగలను. కాని చెప్పను. మీ ఆఫీసు అడ్రసు ఇవ్వు! నేను ఊరెళ్ళి పోయిన తరువాత అంతా వివరంగా లెటర్‌లో వ్రాస్తాను."

"కమల ఏం మాట్లాడుతుందో వాక్యాలు అర్థం కావడం లేదు. ఈ చిన్న ప్రశ్నకు జవాబు లెటర్‌లో వ్రాయాలా?" అదే అడిగాను.

"నేను వ్రాసే లెటర్ చదివిన తరువాత తెలుస్తుంది రఘూ... జవాబు కావలిస్తే అడ్రస్ ఇవ్వు"

నేనిక మాట్లాడకుండా చిన్న స్లిప్ మీద ఆఫీసు అడ్రస్ వ్రాసి ఇచ్చాను.

* * * * * *

నేనారోజు సెలవు పెట్టి ఇంటి దగ్గర వుంటే, ఆఫీసు అడ్రసుకి లెటర్ వచ్చిందంటూ మా ప్యూన్ వచ్చి మా ఇంట్లో ఇచ్చి వెళ్ళాడు. ఆ లెటర్ తీసుకుని నా గదిలోకెళ్ళి చింపాను.

"రఘూ! ఆ రోజు నీవడిగిన ప్రశ్నకు నీ దగ్గర ఎంతో సమయముండి కూడా ఎందుకు సమాధానం చెప్ప లేకపోయానో ఈ లెటర్ చదివితే అర్థమవుతుందను కుంటాను.

నేను పండక్కి వచ్చినప్పుడల్లా అన్నేసి రోజులు ఎందుకుండిపోతానో తెలుసా? నా భర్త బాధ పడలేక!... ఆశ్చర్యంగా వుంది కదూ? అతడు మా వాళ్ళ ఎదుట, మీ ఎదుటా ఎంతో వినమ్రతగా, సంస్కారవంతుడిలా కనిపిస్తాడు. అందుకే నీవాశ్చర్యపోతున్నావు. నేనక్కడికి వచ్చిన రోజు నుంచి తనతో తిరిగి వచ్చేయమంటుంటే, అదంతా అతని మంచితనమని మా వాళ్ళనుకుంటారు కదూ? కాని అతను మీరనుకుంటున్నంత సంస్కార వంతుడు కాడు.

నెంబర్ వన్ రోగ్! కుత్సితుడు. వాడు తెచ్చుకున్న జీతం వాడి తాగుడికే సరిపోదు. ఇక జూదానికీ తిరుగు ళ్ళకీ నన్ను నలుగురి దగ్గరికీ పంపించి ఆ వచ్చిన డబ్బులతో ఖుషీ చేస్తుంటారు. నన్ను వాడి సుఖం కోసం ఇంత నీచానికి దిగజార్చినా ఇంకా వాడి దగ్గరే ఎందుకుంటున్నానో తెలుసా? అన్యం పుణ్యం ఎరుగని నా పిల్లల కోసం. వాళ్ళే లేకపోతే నన్ను దిగజార్చిన రోజే వాడి మీద తిరగబడి ఏదో చేసేదాన్నే! పిల్లలున్నా ఆ తెగింపు నేను చూపిస్తే, నన్ను నా పిల్లలను ఎవరు ఆదు కుంటారు? పండక్కొచ్చి పది రోజులుంటేనే విల విల లాడి పోయే తల్లిదండ్రులను నమ్ముకుని అక్కడికి నేను రాగలనా? అందుకే ఛిన్నాభిన్నమైన మనసుకీ, క్షీణించి పోతున్న నా తనువుకీ కాస్త ఊరట కలుగుతుందని పం డగ పేరుతో నా భర్త అనే రాక్షసుడి బారి నుంచి తప్పించుకుని అక్కడికి వస్తుంటాను. మా ఇంటి పరిస్థితి తెలిసి కూడా మొండిగా అక్కడే వుంటాను. ఇది! ఇదీ రఘూ నీ ప్రశ్నకు జవాబు! ఇది నీ ప్రశ్నకు జవాబైనా నా జీవితానికి ప్రశ్నే! ఇప్పుడు చెప్పు! ఈ జవాబు నీ ఎదురుగా వుండి నేను చెప్పగలనా?"

ఆ జవాబుతో వెయ్యి కేజీల బరువు నా గుండె మీద మోపినట్టు అలా కుర్చీలో చేరబడిపోయాను నేను

*

విమాన గీతాలు — 1

## విమానాలవాడు!

ఈ విమానాలు
ఎవరికోసం ఎగురుతాయో
ఈ విమానాలు
ఎవరికోసం దిగుతాయో
ఈ విమానాలు
ఎవరికోసం ఎయిర్ కండిషన్
చేయబడతాయో
ఈ విమానాలు
ఎవరి దూరాలను తగ్గిస్తాయో
ఈ విమానాలు
ఎవరి గంటలని
నిముషాలుగా మారుస్తాయో
వాడి ముఖం
నువ్వెప్పుడైనా చూశావా?
రేషన్ షాపుల
తూనిక రాళ్లమీదా,
బట్టలి నబ్బు రేపర్లమీదా,
రూపాయి కాగితం
ముఖం మీదా — నువ్వెప్పుడూ
వాణ్ణి చూడనే లేదా?!

—దేవిప్రియ

(హైదరాబాదు నుంచి ఢిల్లీ వెళుతున్నప్పుడు)

"ఏ మాట? అనంతశయనం ఈజ్ కిడ్ అనా?" సీరియస్‌గా మాస్తూ చిద్విలాసంగా నవ్వాడు.

"నోనో సర్! తన ప్రేమ పాఠాల గురువు మీరే నని!" సిన్సియర్‌గా మాస్తూ సిల్లీగా నవ్వింది.

"వెరీగుడ్! ఇంకేమంటాడు!" ఎమోషనల్‌గా ఎంక్వైరించాడు.

"మీ కళ్లల్లో కారం వుందని, దాని జోలికి మాత్రం వెళ్ళద్దని" —అంది కళ్లు తిప్పుతూ...

"వెరీ గుడ్" కళ్లు మూసుకుని కాలింగ్ బెల్ నొక్కాడు అనంతశయనం. కళ్లు తిప్పుకుంటూ, షార్టు హ్యాండ్ నోట్‌బుక్, పెన్సిల్‌తో లోపలికి వచ్చింది డైరా.

నాలుగు రోజులుగా డైరా ఘుమఘుమలూ, అనంత శయనం ఘుమఘుమలూ గమనిస్తున్న స్టాఫ్ కందరికి ఘిమఘిమలుగా వుంది.

మెల్లిగా మూసుకుంటున్న తలుపుకేసి నిశితంగా మాస్తూ, తన సహజమైన హిప్నోటిక్ వాయిస్‌తో "డైరా! తలుపు బోల్ట్ వేసి రా!" అన్నాడు అనంత శయనం.

డైరా చూసింది. రిటైరవబోతున్న ఆయన కళ్లు రేస్ కార్ టైర్లల్లే వున్నాయి. దగ్గరగా వచ్చి, "ఏమిటి సార్?" అంది వణుకుతున్న కంఠంతో.

"తలుపు... బోల్ట్ వేసి... రా!" అన్నాడు బాస్ "బేస్" వాయిస్‌లో.

"ఏం సార్! నేనేమన్నా మీ భార్యననుకుంటున్నారా, తలు పెయ్యమంటున్నారు?" అంది డైరా హఠాత్తుగా "స్లర్" వాయిస్‌లో.

డైరా డైరెక్ట్ డైలెక్ట్‌కి డైలమాలో వడ్డ అనుభవం "నో, నో" అంటూ "షార్ట్" వాయిస్‌లో ఏదో చెప్ప బోయింది.

"పోన్లెండి సర్! మీరెలా అనుకున్నా ఫరవా లేదు. నేను మాత్రం ఒక్కసారి మీ భార్యననుకుని ఓ మాటంటాను. మీకేమైనా అబ్జెక్షనా?" అంది గోముగా "హై" వాయిస్‌లో.

"నాటెటాల్! నాటెటాల్! కమాన్! కమాన్!" ఉక్కిరి బిక్కిరైన బాస్ వాయిస్ "హై పిచ్" చేరు కుంది.

"అయితే ఆ తలుపేదో మస్సే వేసుకుని చావు. నీ మొహానికో ఆసెప్టెంటు కూడాను." అంది డైరా "టేబుల్" పిచ్‌లో.

అర్ధాంగి ఆండాళ్ళమ్మగారి ఆరటమ్మ విగ్రహం



"హిప్నోటిక్ ఐస్" ముందర హిప్పో పొటామస్ లాగా కదిలి, కుర్చీతోపాటు కుప్పకూలిపోయి, గింగిలా తన్నుకో సాగాడు అవస్థానం అయ్యంగార్.

లారీడు "ఫుడ్ రోజ్" పువ్వులు నెత్తిన దిమ్మరించి నట్టు కిలకిలా నవ్వుతూ బయటికెళ్లిపోయింది డైరా.

●